
మహ్మదాబాద్: దేశాయిపల్లి ఎక్స్‌రోడ్డులో రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

హన్వాడలో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు, రైతులు

మక్తల్‌లో మాజీ ఎమ్మెల్యే చిట్టెం ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణుల ర్యాలీ

- రైతు భరోసా ఎగవేతపై భగ్గుమన్న రైతులు
- వానకాలం నుంచే పెట్టుబడి సాయం అమలు చేయాలి
- జిల్లాల్లో బీఆర్ఎస్ నాయకుల ఆందోళనలు
- పలు చోట్ల ప్రభుత్వ దిష్టిబొమ్మల దహనం

సీఎం రేవంత్‌రెడ్డి గద్దె దిగాలి


మక్తల్‌లో రాయిచూర్-మహబూబ్‌నగర్ ప్రధాన రహదారిపై రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, రైతులు

జడ్చర్ల, అక్టోబర్ 20 : కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించినందుకు బాధ్యత వహిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి రాజీనామా చేయాలని జెడ్పీ మాజీ వైస్‌చైర్మన్ యాదయ్య, బాదేపల్లి పీఏసీసీఎస్ అధ్యక్షుడు చైర్మన్ సుదర్శన్ గౌడ్ డిమాండ్ చేశారు. రైతులకు రైతు భరోసా నిధులను ఎగవేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు జడ్చర్లలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం జడ్చర్లలోని సిగ్నల్‌గడ్డ వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం జడ్చర్ల తానీల్దార్ కార్యాలయం ఎదుట కూడా నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ పాల్గొని వానకాలం పంటకు రైతు భరోసా నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రఘుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ నర్సిములు, మాజీ మార్కెట్ చైర్మన్లు గోవర్ధన్‌రెడ్డి, మురళి, వైస్‌చైర్మన్లు శ్రీశైలంయాదవ్, దానీశ్, కౌన్సిలర్లు మహేశ్, లత, ప్రశాంత్‌రెడ్డి, మాజీ సర్పంచులు బచ్చిరెడ్డి, ప్రణీల్, రామకృష్ణారెడ్డి, రవీందర్‌రెడ్డి, నర్సింహులు, ముడా డైరక్టర్లు ఇంతియాజ్‌ఖాన్, రామ్మోహన్, కరాటేశ్రీను, బాలు, హఫీజ్, నాగిరెడ్డి, శంకర్‌నాయక్, గిరియాదవ్ తదితరులు ఉన్నారు.

రైతులకు తీరని అన్యాయం

మహబూబ్‌నగర్, అక్టోబర్ 20 : రైతులకు రైతు భరోసా కింద పంటకు రూ.7,500 చొప్పున రెండు సార్లు రూ.15000 అందజేస్తామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి నేడు రైతుభరోసా ఇవ్వలేమని చేతులెత్తేసి రైతులకు తీరని అన్యాయం చేసిందని మహబూబ్‌నగర్ గ్రంథాలయాల సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్ ఆరోపించారు. మండలంలోని కోడూర్‌లో ఆదివారం రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పిలుపుమేరకు రైతుభరోసా అమలు చేయాలని ధర్నా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీ పూటకోమాట మాట్లాడుతూ రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. రైతు భరోసా ఇస్తామని చెప్పిన ప్రభుత్వం నేడు వానకాలం పంటకు ఇవ్వలేమని, యాసంగికి చెల్లిస్తామని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల పేర్కొనడం దారుణం అన్నారు. రుణమాఫీ కూడా అందరికీ అమలు చేస్తామని 48 శాతం మందికి అమలు చేసి మిగతా వారికి అనేక ఆంక్షలు పెట్టి నిలిపివేసిందని దుయ్యబట్టారు. రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయలేని అసమర్థ సీఎం, మంత్రులు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాడం ఆంజనేయులు, సింగిల్ విండో డైరెక్టర్ రాజేశ్వర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మల్లు దేవేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ సుధాశ్రీ, రైతు సంఘం అధ్యక్షుడు నర్సయ్యగౌడ్, కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీకాంత్‌గౌడ్, జెడ్పీ కోఆప్షన్ మాజీ మెంబర్ అల్లాపుద్దీన్, నర్సింహ, రాఘవేందర్‌గౌడ్, డీసీసీబీ డైరెక్టర్ నర్సింహులు, సింగిల్ విండో డైరెక్టర్ కృష్ణయ్యగౌడ్, చిన్నయ్యగౌడ్, రామాంజనేయులుతోపాటు మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దేశాయిపల్లి ఎక్స్‌రోడ్డులో రాస్తారోకో

మహ్మదాబాద్/గండీడ్, అక్టోబర్ 20 : ఎన్నికలకు ముందు రైతు భరోసా ఇస్తామని హామీ ఇచ్చిన నేడు రైతు భరోసా ఇవ్వలేమని మాటమార్చిన సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే గద్దె దిగాలని ఉమ్మడి గండీడ్, మహ్మదాబాద్ మండలాల బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి పిలుపు మేరకు రైతులందరికీ వానకాలం పంట నుంచే రైతుభరోసా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆదివారం మండలంలోని దేశాయిపల్లి ఎక్స్‌రోడ్డులో బీఆర్ఎస్ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట్రాంరెడ్డి, రైతు సమన్వయ సమితి గండీడ్ మండల అధ్యక్షుడు ఉప్పరి గోపాల్, రాం చంద్రారెడ్డి, కిష్టయ్య, వెంకటయ్య, వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రఘు, సూర్యానాయక్, సాబేర్, నరేశ్, వెంకట్రాములు, అంజిలయ్య, బాలాజీ, నీలేశ్, రవీందర్‌నాయక్, ఆంజనేయులు, శ్రీనివాస్‌రెడ్డితోపాటు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

రైతు భరోసా ఇచ్చి తీరాల్సిందే..

బాలానగర్, అక్టోబర్ 20 : కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో రైతులకు భరోసా ఇచ్చితీరాల్సిందేనని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వాల్యానాయక్ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు ఆదివారం బాలానగర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు రైతుభరోసా అమలు చేయాలని ఆందోళన నిర్వహించారు. ఉదయం 11 గంటలకు మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస రావు ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై బీఆర్ఎస్ నాయకులు ఆందోళనకు పూనుకోగా ఎస్సై తిరుపాజీ ఆధ్వర్యంలో పోలీసులు రంగప్రవేశం చేసి నాయకుల ఆందోళనకు అభ్యంతరం తెలిపారు. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ స్థానిక మండల పరిషత్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసేందుకు నిప్పంటించగా దిష్టిబొమ్మను పోలీసులు లాక్కున్నారు. దీంతో మరో దిష్టిబొమ్మను బీఆర్ఎస్ నాయకులు దహనం చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి కిషన్‌నాయక్, అధికార ప్రతినిధి అరుణ్‌కుమార్, నాగేందర్, రవినాయక్, తిరుపతినాయక్, భూపాల్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, శ్రీధర్‌గౌడ్, రాజునాయక్, రథన్‌రాథోడ్, సేవ్యానాయక్, తెప్పమణి, శిరీశ్, శ్రీనూనాయక్ పాల్గొన్నారు.

ప్రభుత్వ దిష్టిబొమ్మకు శవయాత్ర

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), అక్టోబర్ 20 : కాంగ్రెస్ ప్రభు

కోడూరులో మాట్లాడుతున్న గ్రంథాలయాల సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్


జడ్చర్లలో బీఆర్ఎస్ నాయకుల రాస్తారోకో

కోస్గిలో బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు

త్వంవానకాలం సీజన్‌లో రైతు భరోసా ఇవ్వకుండా తాత్సారం చేసి పంటలు కోసే సమయంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు రైతుభరోసా ఇవ్వలేమని ప్రకటించడంపై రైతులు భగ్గుమంటున్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పిలుపుమేరకు ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆదివారం చిన్నచింతకుంట మండలం ఫర్దిపూర్‌లో బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మకు శవయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కోట రామూతోపాటు గ్రామ నాయకులు, రైతులు పాల్గొన్నారు. అలాగే చిన్న చింతకుంట, కౌకుంట్ల మండలకేంద్రాల్లో బీఆర్ఎస్ నాయకులు నిరసనలు చేపట్టారు.

'రైతులను మోసం చేస్తున్నారు'

దేవరకద్ర, అక్టోబర్ 20 : రైతులకు పంట పెట్టుబడి సాయం అందించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తున్నదని పీఏసీసీఎస్ అధ్యక్షుడు డోకూర్ నరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జెట్టి నర్సింహారెడ్డి అన్నారు. రైతులకు రైతు భరోసా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం మండలకేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు, రైతులు నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీకాంత్‌యాదవ్, కొండారెడ్డి, దొబ్బలి ఆంజనేయులు, బాల రాజు, రమేశ్ గౌడ్, వెంకటేశ్వర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్యామ్‌సుందర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, మజరోద్దీన్, ఖాజా, కృష్ణ, కరుణాకర్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ మొండి చేయి

మరికల్, అక్టోబర్ 20 : కేసీఆర్ సర్కారులో రైతును రాజు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచుతుందని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తిరుతపయ్య విమర్శించారు. ఆదివారం మండల కేంద్రంలోని అంతరాష్ట్ర రహదారిపై రాస్తారోకో చేపట్టారు. రైతుభరోసా ఇచ్చే వరకు రేవంత్ సర్కారు వదిలేదని లేదని తేల్చిచెప్పారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రవికుమార్, బీఆర్ఎస్ మండల కార్యదర్శి కృష్ణారెడ్డి, నాయకులు కొండారెడ్డి, గోవర్ధన్, అశోక్, కృష్ణయ్య, హన్మంతు, ప్రకాశ్, మోహన్, వీరరాఘవరెడ్డి, రవి, హుస్సేన్, విష్ణుకాంత్‌రెడ్డి, రామేశ్వర్‌రెడ్డి, మురళి, నర్సింహులు, అనంత్‌రెడ్డి పాల్గొన్నారు.

ధన్వాడలో ..

ధన్వాడ, అక్టోబర్ 20 : సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రైతుభరోసా ఇవ్వాలని, రోజుకోరకంగా మాట్లాడి రైతుల పొట్టకొట్టడం తగదని మాజీ జెడ్పీటీసీ వెంకట్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సుదీర్‌కుమార్‌రావు, సునీల్‌కుమార్ రెడ్డి, నారాయణరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, సత్యనారాయణగౌడ్, మురళీధర్ రెడ్డి, రమేశ్, ఇర్ఫాన్, శాంతికుమార్, నారాయణనాయక్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంకు మంచి బుద్ధి ప్రసాదించాలి

నవాబ్‌పేట, అక్టోబర్ 20 : రైతు బంధు అందజేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైన నేపథ్యంలో బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆదేశానుసారం నవాబ్‌పేట మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో ఆదివారం నాడు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డికి మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు బస్టాండ్‌లోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మాడెమోని నర్సిములు, మాజీ జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ శీనయ్య, నాయకులు గోపాల్‌గౌడ్, సంతోష్‌రెడ్డి, చందర్‌నాయక్, తాహేర్, అబ్దుల్లా, రఘు, కృష్ణగౌడ్, బాలకిష్టయ్య, శశిధర్‌రెడ్డి, మెండె శ్రీను, నవనీతరావు, హన్మంతు, నర్సింహులు, వెంకటేశ్, శ్రీనివాస్‌రెడ్డి, సంజీవరెడ్డి, శేఖర్‌రెడ్డి, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

మిడ్జిల్‌లో రాస్తారోకో

మిడ్జిల్, అక్టోబర్ 20 : కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాకు రాంరాం పలకడాన్ని నిరసిస్తూ ఆదివారం మిడ్జిల్‌లో కల్వకుర్తి-జడ్చర్ల ప్రధాన రహదారిపై ఆదివారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాండు, జిల్లా నాయకుడు సుధాబాల్‌రెడ్డిలు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు ఎన్నికలకు ముందు రైతులకు అనేక హామీలను ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చాక ఒక్కక్కటి దాటవేస్తున్నదని, ముఖ్యంగా రైతులకు రైతు భరోసా ఇవ్వకుండా మోసం చేస్తున్నందని మండిపడ్డారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు బాలు, శ్రీనివాస్‌గౌడ్, జంగారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాసులు, చెన్నయ్య, కాడయ్య, మతిన్, ఎల్లయ్యాయాదవ్, జగన్‌గౌడ్, భిక్షపతి, వరుణ్‌రాజ్, శేఖర్, బంగారు, భాస్కర్, లక్ష్మణ్, మల్లేశ్, వెంకటయ్య, సుకుమార్, గోపాల్, శ్రీనివాసులు, రాములు, సురేశ్ పాల్గొన్నారు.

రైతుభరోసా వెంటనే ఇవ్వాలి

నారాయణపేట, అక్టోబర్ 20 : ప్రస్తుత పంట కాలానికి రైతుభరోసాను ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని, రైతులను మోసం చేస్తే సహించేది లేదని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వేపూరి రాములు, పట్టణ ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తాలో పట్టణ, మండల పార్టీల అధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు సుదర్శన్‌రెడ్డి, జగదీశ్, లక్ష్మీకాంత్, గురులింగ్, రాములు, మల్‌రెడ్డి, వెంకట్రాములు, బోయలక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

దామరగిద్దలో..

దామరగిద్ద, అక్టోబర్ 20 : రైతుభరోసా వెంటనే రైతులకు ఇవ్వాలని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు హన్మంతు, మాజీ ఎంపీపీలు బక్క నర్సప్ప, వెంకట్‌రెడ్డి, భీమయ్యగౌడ్, మాజీ వైస్ ఎంపీపీ దామోదర్‌రెడ్డి, మాజీ సర్పంచులు తిప్పన్న, సుభాష్, నాయకులు చంద్రకాంత్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇది చేతగాని ప్రభుత్వం

కోస్గి, అక్టోబర్ 20 : స్థానిక శివాజీ చౌరస్తాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రంథాలయసంస్థ జిల్లా మాజీ చైర్మన్ రామకృష్ణ మాట్లాడుతూ రైతులకు ఇవ్వాల్సిన రైతుభరోసా ఇవ్వకుండా ప్రభుత్వం చేతగాన్ని తనాన్ని నిరూపించుకున్నదన్నారు. అంతకుముందు అంబేద్కర్ చౌరస్తాలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్ నర్సింహులు, సాయిలు, జనార్దన్‌రెడ్డి, సాయప్ప, రాజశేఖర్‌రెడ్డి, పోశప్ప, మోహన్‌గౌడ్, ఆనంతయ్య పాల్గొన్నారు.

తాండూర్ రహదారిపై..

హన్వాడ, అక్టోబర్ 20 : వానకాలం రైతులకు రైతు భరోసా డబ్బులు ఇవ్వాల్సిందే అని బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు రైతులకు ప్రభుత్వం వానకాలం రైతు భరోసా డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆదివారం బీఆర్ఎస్ శ్రేణులు తాండూర్-మహబూబ్‌నగర్ ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాల రాజు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కరుణకర్‌గౌడ్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు హరిచందర్, మాజీ వైస్‌ఎంపీపీ లక్ష్మయ్య, మాజీ సర్పంచులు చెన్నయ్య, వెంకన్న, మాజీ ఎంపీటీసీలు చెన్నయ్య, మాల్కయ్య, మాజీ జెడ్పీటీసీ నరేందర్, నాయకులు జంబులయ్య, శ్రీనివాసులు, శివకుమార్, బసిరెడ్డి, ఖాజాగౌడ్, ఆంజనేయులు, మాధవులు, రామ్‌గౌడ్‌తోపాటు వివధ గ్రామాల రైతులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కోయిలకొండలో..

మహబూబ్‌నగర్, అక్టోబర్ 20 : వానకాలం పంటకు రైతులకు రైతుభరోసా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం కోయిలకొండ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఆందోళన నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, కృష్ణతోపాటు మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, బీఆర్ఎస్ శ్రేణులు, రైతులు పాల్గొన్నారు.

ఊట్కూర్‌లో..

ఊట్కూర్, అక్టోబర్ 20 : కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే రైతు భరోసాను అమలు చేసి ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఎకరాకు రూ.15 వేలు పెట్టుబడి సహాయం అందజేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ రైతు భరోసా ఎగవేతపై ఆదివారం మక్తల్ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన నిరసన కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, రైతులు తరలివెళ్లారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తరుణ్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి, నర్సింహులుగౌడ్, బాలప్ప, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేవరకద్ర రూరల్ : కౌకుంట్లలో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు


నవాబ్‌పేటలో ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, రైతులు


నారాయణపేటలో నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు


బాలాగనర్‌లో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పాలమూరు క్రీడాకారుడికి సిల్వర్ మెడల్

సిల్వర్ మెడల్‌తో కార్తిక్

మహబూబ్‌నగర్ అర్బన్, అక్టోబర్ 20 : సౌత్‌జోన్ నేషనల్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీ లో పాలమూరు క్రీడాకారుడు కె.కార్తీక్ సిల్వర్ మెడల్ సాధించాడు. ఈనెల 17 నుంచి 19వ తేదీ వరకు బెంగళూర్‌లో జరిగిన అండర్ 14,16, 18,20 విభాగాల్లో బాల, బాలికలకు వివిధ పోటీలు నిర్వహించారు. అండర్-18 బాలుర విభాగంలో కార్తీక్ హెప్టాథ్లాన్ ఈవెంట్లో 2300 పాయింట్లు సాధించి సిల్వర్ మెడల్ సాధించినట్లు కోచ్ ఆనంద్, సాధిక్, సునీల్ తెలిపారు. పథకం సాధించిన కార్తీక్‌ను అథ్లెంటిక్ సంఘం కార్యదర్శి శరత్‌చంద్ర, రాజేంద్రకుమార్, ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు వెంకటేశ్, అథ్లెంటిక్ సభ్యులు సురేశ్, శ్రీనివాసులు, రాజు, శ్రీనివాస్ అభినందించారు.

నవాబ్ పేట మార్కెట్‌కు భారీగా మొక్కజొన్న

నవాబ్‌పేట, అక్టోబర్ 20 : నవాబ్‌పేటలోని వ్యవసాయ మార్కెట్ యార్డుకు ఆదివారం ఒక్క రోజే 3,269 బస్తాల మొక్కజొన్న ధాన్యం వచ్చినట్లు మార్కెట్ కార్యదర్శి రమేశ్‌కుమార్ తెలిపారు. మొదటి గ్రేడ్ ధాన్యానికి క్వింటాకు రూ.2,467, రెండో గ్రేడ్ ధాన్యానికి రూ.2,012 ధర లభించినట్లు పేర్కొన్నారు. వ్యవసాయ మార్కెట్‌లో మొక్కజొన్నకు మంచి ధర లభిస్తోందని రైతులు బయట దళారులు ధాన్యం విక్రయించి నష్టపోవద్దని ఆయన సూచించారు..

ఎంవీఎస్‌ను ఉత్తమ కళాశాలగా తీర్చిదిద్దుతాం

ప్రిన్సిపాల్‌తో వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే యెన్నం

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, అక్టోబర్ 20 : మహబూబ్‌నగర్ పట్టణం క్రిస్టియన్‌పల్లిలోని ప్రభుత్వ ఎంవీఎస్ డిగ్రీ, పీజీ కళాశాలను రాష్ట్రంలోనే ఉత్తమ కళాశాలగా తీర్చిదిద్దుతామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆ కళాశాలలో ఏర్పాటు చేసిన పూర్వ విద్యార్థుల సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎంవీఎస్ 60ఏండ్ల వేడుకలను వచ్చే ఏడాది ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కళాశాల నుంచి ఎందరో ఉన్నత స్థాయికి ఎదిగిన వారు ఉన్నారని వారందరి సహకారం, సలహాలు, సూచనలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో ప్రిన్సిపాల్ డా.కె.పద్మావతి, పూర్వ విద్యార్థులు ఎస్ వినోద్‌కుమార్, కేఎస్ రవికుమార్, బుర్రివెంకట్రామిరెడ్డి, పద్మావతి, ఎన్‌పీ వెంకటేశ్, సంజీవ్ ముదిరాజ్, బెక్కరి మధుసూదన్‌రెడ్డి, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఔదార్యం

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, అక్టోబర్ 20 : మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రలోని ప్రభుత్వ బేసిక్ ప్రాక్టీసింగ్ హైస్కూల్ 1978-79 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు తమ ఔదార్యం చాటుకున్నారు. తాము చదివిన పాఠశాల అభివృద్ధిలో భాగంగా వివిధ రకాలైన కార్యక్రమాల నిర్వహణకు ఉపయుక్తంగా ఉండేలా స్టేజ్ నిర్మాణానికి రూ.60వేలు వెచ్చించి పూర్తి చేయించారు. ఆదివారం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్‌కుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో గంగాధర్‌గుప్తా, శ్రీధర్, నల్లమద్ది సురేందర్‌రెడ్డి, మహమ్మద్ సర్దార్, ఠాగూర్, అంజనానందనసింగ్, తిరుపతిరెడ్డి, భానుప్రకాశ్‌రావు, జగన్‌మోహన్‌రావు, కృష్ణయ్య, విశ్వేశ్వర్, రవి, స్వామి, సాయిబాబా, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ధన్వాడ : 2005-06 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు

ధన్వాడ, అక్టోబర్ 20 : మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో 2005-06 సంవత్సరంలో విద్యను అభ్యసించిన పూర్వవిద్యార్థులు ఆదివారం సమావేశమయ్యారు. తమకు విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేంద్రకుమార్, జ్యోతి, శేఖర్‌రెడ్డి, బసిలింగప్ప, లక్ష్మీనారాయణ, కృష్ణయ్య,పార్వతమ్మ, నర్సింహులు పాల్గొన్నారు

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

మిడ్జిల్, అక్టోబర్ 20 : పదోతరగతి వరకు తమతో కలిసి చదువుకున్న వాడ్యాలకు చెందిన కృష్ణయ్య ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆదివారం మిడ్జిల్ ఉన్నత పాఠశాలకు చెందిన స్నేహితులు బొర్ర కృష్ణయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.50వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో గంజిశేఖర్, ప్రతాప్‌రెడ్డి, నరేందర్‌మూర్తి, సంపత్‌కుమార్, ఉస్మాన్, విజయ్‌కుమార్, శంకర్, ఖలీల్, లక్ష్మయ్య, బుచ్చిరెడ్డి, సిరాజుద్దీన్, జనార్దనాచారి ఉన్నారు.

బీసీ ఐక్యవేదిక నూతన కమిటీ ఎన్నిక..

మహబూబ్‌నగర్ అర్బన్, అక్టోబర్ 20 : బోయపల్లిలో బీసీ కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆదివారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. బీసీ ఐక్యవేదిక అధ్యక్షుడిగా వాస సత్యం, ప్రధాన కార్యదర్శి జలనీల యాదగిరి, కార్యనిర్వాహకులు శ్రీనివాస్, కోశాధికారి భగవాన్, సలహాదారుగా వినోద్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా యాదయ్య, బాలరాజుగౌడ్, రవికుమార్, సత్తయ్య, సహాయ కార్యదర్శులు వెంకటయ్య, విజయ్‌కుమార్, గోపర్ధన్‌ను ఎన్నుకున్నారు.

గెలుపోటములు సమానంగా స్వీకరించాలి

ధన్వాడ, అక్టోబర్ 20 : క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకోవాలని ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు శంకు ఉమేశ్‌కుమార్ అన్నారు. ఆదివారం ధన్వాడలో పదిరోజులపాటు నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ పోటీల విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. విన్నర్‌గా నిలిచిన ధన్వాడ జట్టుకు కప్‌తో పాటు రూ.50వేల నగదు, రన్నర్‌గా నిలిచిన పాతపల్లి టీంకు రూ.25వేల నగదు, మె